పిల్లల భద్రత, పోషణ, విద్యాభివృద్ధికి కృషిచేయాలి

మాట్లాడుతున్న కలెక్టర్ హాజరైన ఉద్యోగులు

- కలెక్టర్ సంతోష్

గద్వాల, ఫిబ్రవరి 6 : గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల భద్రత, పోషణ, ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లో భద్రత, పోషణ, సాధికారత, ఆరోగ్యశిక్షణ, విద్యాభివృద్ధి అనే కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ మహిళలను బలోపేతం చేయడం ద్వారా పిల్లల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించవచ్చన్నారు. బాల్య వివాహాల నిరోధం అత్యంత ముఖ్యమని 18 ఏండ్లు నిండే వరకు ఆడపిల్లలకు, 21 ఏండ్లు నిండే వరకు మగ పిల్లలు వివాహం చేసుకోవద్దనే అవగాహన తల్లిదండ్రులకు కల్పించాలన్నారు. ముఖ్యంగా గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో అవగాహన కార్యక్రమాలు ఎక్కువగా నిర్వహించాలని ఆదేశించారు.15 నుంచి 18 ఏండ్ల వయస్సు కీలకమైన దశ కావండతో ఈదశలో పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ ఎంతో ముఖ్యమన్నారు. రక్తహీనత నివారణ కోసం గ్రామీణ స్థాయిలో రక్త పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు సరైనా పోషణ అందేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, అధికారులు మురళీ కృష్ణ, నర్సింహులు,గ్రామ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు పొందిన ఉత్పత్తులనే కొనుగోలు చేయాలి

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

- అదనపు కలెక్టర్ నర్సింగరావు

గద్వాల, ఫిబ్రవరి 6 : ప్రామాణికంగా గుర్తింపు పొందిన ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు సూచించారు. గురువారం ఐడీవోసీ కార్యాలయంలోని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ హైదరాబాద్ బ్రాంచ్ కార్యాలయ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెన్సిటైజేషన్ అవగాహన కార్యక్రమంలో జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బీఐఎస్, కేర్ యాప్ ద్వారా సంబంధిత రంగాలకు సంబంధించిన ప్రమాణాలను తెలుసు కోవడం, డౌన్‌లోడ్ చేసుకునే విధానాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రామాణిక ఉత్పత్తుల నాణ్యత తనిఖీలు, మార్కెట్‌లో నాసిరకం ఉత్పత్తులను నియంత్రించే చట్టాల గురించి జిల్లాలోని అధికారులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఇండియన్ స్టాండర్స్ ఆర్గనైజేషన్ వారి సెక్టార్ నిర్దిష్ట ప్రమాణాలు, సర్టిఫికేషన్ వివరాల గురించి అవగాహన కల్పించారు. నాణ్యమైన ఉత్పత్తుల విని యోగాన్ని ప్రోత్సహించడానికి కార్యచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

నేతన్న పొదుపు పథకంలో కోతలు వద్దు

- చేనేత సహకర సంఘం అధ్యక్షుడు చంద్రమోహన్

అమరచింత చేనేత కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న సహకార సంఘం అధ్యక్షుడు చంద్రమోహన్

అమరచింత, ఫిబ్రవరి 6: చేనేత కార్మికులను చేయూతనిచ్చే నేతన్న పొదుపు పథకంలో కోతలు విధించవద్దని చేనేత సహకర సంఘం అధ్యక్షుడు చంద్రమోహన్ పేర్కొన్నారు. గురువారం అమరచింత చేనేత సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి జాతీయ చేనేత దినోత్సవం రోజున చేనేత కార్మికులకు లబ్ధి చేకూర్చే పథకాలను యథావిధిగా అమలు చేస్తామని ప్రకటించి ఇప్పుడు మూడేండ్ల కాల పరిమితి ఉన్న నేతన్న పొదుపు పథకాన్ని రెండేండ్లకు కుదించడంతోపాటు కార్మికుల వాటా ధనాన్ని తగ్గించడం హేయమైన చర్య అన్నారు. అలాగే ఒక మగ్గంపై ఇద్దరు కార్మికులకు మాత్రమే వర్తింపు చేసేలా జీవో ను జారీ చేయడంతో చేనేత కార్మికులు తీవ్రంగా నష్ట పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల కోసం గతంలో ఉన్న సంక్షేమ పథకాలనే యథావిధిగా కొనసాగించాలని జౌళిశాఖ ఏడీ గోవిందయ్యతో పాటు జౌళి శాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందజేద్దామని చేనేత కార్మికులకు చంద్రమోహన్ సూ చించారు. సమావేశంలో చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షుడు రామలింగం, ప్రధాన కార్యదర్శి క్యామ శ్రీనివాసులు, డైరెక్టర్లు సత్యనారాయణ, సరోజనమ్మ, భాస్కర్ చేనేత కార్మికులు పాల్గొన్నారు.

పీఏసీసీఎస్‌లో అభివృద్ధి కొనసాగించాలి

అయిజ, ఫిబ్రవరి 6 : పీఏసీసీఎ స్‌లో అభివృద్ధి కార్యక లాపాలను కొనసాగించాలని డీసీసీబీ జనరల్ మేనేజర్ జ్యోతిరాణి సిబ్బందిని ఆదేశించారు. గురువారం పట్టణంలోని పీఏసీసీఎస్, సూపర్ మార్కెట్, రసాయనిక మందుల దుకా ణాన్ని పరి శీలించారు. ఐదేండ్లపాటు పాలకవర్గాలు సింగిల్ విండో అభివృద్ధికి కృషి చేశారని, ఆ అభివృద్ధిని రైతులకు అందించేలా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని సూచించారు. రసాయనిక, మందులు, ఎరువులు, సూపర్ మార్కెట్ ద్వారా సరసమైన ధరలకు బ్రాండెడ్ సరుకులను అందిస్తూ ప్రజల్లో చక్కటి ఆదరణ లభించడం గర్వకార ణమన్నారు. కార్య క్రమంలో సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, డీసీసీబీ గద్వాల బ్రాంచ్ మేనేజర్ ఆంజ నేయులు, సీఈవో మల్లేశ్, సిబ్బంది పాల్గొన్నారు.


ఉపాధ్యాయులుగా వ్యవహరించిన అక్షర ఉన్నత పాఠశాల విద్యార్థులు

విద్యార్థులే ఉపాధ్యాయులై వేళ

అయిజ, ఫిబ్రవరి 6 : స్వపరిపాలన దినోత్సవాన్ని పురస్కరిం చుకొని పట్ట ణంలోని అక్షర ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులే ఉపా ధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. కలెక్టర్‌గా రామ్ చరణ్, డీఈవోగా విష్ణు, ఎంఈవోగా నరేశ్, ప్రిన్సిపా ల్‌గా సురేశ్, హెచ్‌ఎంగా వెంకటేశ్, పీఈటీలుగా ప్రవంతి, సుస్మిత, సూరి, మరో 30 మంది విద్యార్థులు ఉపా ధ్యాయులుగా వ్యవ హరించారు.

అభాగ్యులకు అండగా భరోసా కేంద్రం

- కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్

భరోసా కేంద్రం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా కేక్‌కట్ చేస్తున్న కలెక్టర్, ఎస్పీ

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 6: సమాజంలో వేధిం పులకు గురైన అమ్మాయిలు, మహి ళలు న్యాయం కోసం ఎక్కడికి వెళ్లాలి, ఎవరిని సంప్రదించాలి అనే సందిగ్ధం లేకుండా భరోసా కేంద్రం అండగా ఉంటుందని కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరి ధర్ అన్నారు. జిల్లా కేంద్రంలో భరోసా కేంద్రం ఏర్పాటు చేసి ఏడాది పూర్త యిన సందర్భంగా గురువారం ఉదయం పట్టణంలోని ఆర్టీసీ కాలనీలోని భరోసా కేంద్రంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి వారు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భరోసా కేంద్రం ఏర్పాటు చేసిన తర్వాత 43కేసులు నమోదు చేసి బాధితులకు న్యాయం చేసినట్లు తెలిపారు. 2024 సంవత్సరంలో జిల్లాలో 11బాల్య వివా హ కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ బాధిత అమ్మాయిలు, మహిళలకు వైద్య పరంగా, న్యాయ సేవల పరంగా, విక్టిమ్ అసిస్టెంట్ ఫండ్ నుంచి కొంత ఆర్థిక సాయం చేస్తూ భరోసా కేంద్రం అండగా నిలుస్తుందన్నారు. ఉమెన్స్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో న్యాయ సలహాలు, వైద్యం, సైకాలజీ తదితర సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. నిరాధర ణకు గురైన మహి ళలు, బాలికలకు భరోసా కల్పించేం దుకు వనపర్తి జిల్లాలో భరోసా కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 47 కేసులు నమోదు కాగా 37 ఫోక్సో కేసులు ఉన్నాయని, అన్నింటికి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న 6మంది బాధిత మహి ళలకు రూ.87,500 అంద జేసినట్లు తెలిపారు. అనంతరం విక్టిమ్ అసిస్టెంట్ ఫండ్ నుంచి ఐదుమంది బాధితులకు రూ.36 వేల ఆర్థికసాయం చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు, జిల్లా సంక్షేమా ధికారి సుధారాణి, భరోసా కో-ఆర్డినేటర్ శిరీష, సిబ్బంది ఉన్నారు.

బీమా యోజన ప్రతి ఖాతాదారుడికి అందాలి

కేంద్ర ప్రభుత్వ బీమా పథకా లైన ప్రధానమంత్రి జీవన్ బీమా యోజన, సురక్ష బీమా యోజన పాలసీలను ప్రతి ఖాతా దారుడికి అమలు చేసేవి ధంగా చర్యలు తీసు కోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి బ్యాంకర్లను ఆదేశించారు. గురువారం కలెక్ట రేట్‌లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదిం పులు, సమన్వయ సమా వేశంలో కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవన్ జ్యోతి బీమా కోసం ఏడాది రూ.430, సురక్ష యోజనకు కేవలం రూ.20 కట్టాల్సి ఉంటుందన్నారు. వినియో గదారుడు మరణిస్తే బీమా ద్వారా కుటుంబ సభ్యులు ఆర్థిక ప్రయోజనం పొందుతారని తెలిపారు. స్వయం సహాయక బృందాల్లో ఉండే మహి ళలకు ప్రతి ఒక్కరికీ కేంద్ర బీమా పథకాలు వర్తింప జేయాలని డీఆర్ డీవోకు సూచించారు. ప్రధానమంత్రి ఎంప్లా యిమెంట్ గ్యారెంటీ యోజన ద్వారా 35 శాతం సబ్సిడీతో రుణాలు ఇస్తుందని, స్వయం ఉపాధి కోసం ముందుకొచ్చే వారందరికీ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యోజన కింద రుణాలు ఇవ్వాలని సూచించారు. పీఎం విశ్వకర్మ యోజనకు సంబంధించి వెరిఫికే షన్ పూర్తయ్యి, బ్యాంకుల్లో పెండిం గ్‌లో ఉన్న దర ఖాస్తులను వెంటనే మంజూరు చేసి గ్రౌండింగ్ చేయాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాల గురించి మాట్లాడుతూ 201 8-19 స్వయం ఉపాధి కోసం ఎస్సీ శాఖ ద్వారా మంజూరై, ఇంకా పెండింగ్‌లో ఉన్న 23 సబ్సిడీ రుణాలు గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలను ఏంటని బ్యాంకర్లు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీని ప్రశ్నించారు. లబ్ధిదారుల వారీగా రుణం గ్రౌండింగ్ కాకపోవ డానికి గల కారణాలు తెలుసుకొని బ్యాంకర్లతో కలిసి పరిష్కారం దిశగా పనిచే యాలన్నారు. అదేవిధంగా గిరిజనుల ఆర్థికాభ్యున్నతికి 80శాతం రాయితీపై ప్ర భుత్వం ఏటా ట్రైకార్ ట్రైబల్ కార్పొ రేషన్ రుణాలు కేటా యిస్తుందని, అందులో భాగంగా జిల్లా లో ఇంకా పెండిం గ్‌లో ఉన్న రుణాలను గ్రౌండింగ్ చేయించే విధంగా చర్యలు తీసు కోవాలని గిరిజన శాఖ అధికారిని సూ చించారు. ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జన రేషన్ ప్రోగ్రాం కింద నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి, స్థిర ఆదాయం వచ్చే నూతన యూనిట్లను స్థాపించి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ప్రస్తుతం ఇటుకకు డిమాండ్ ఉందని, దీనికి సంబం ధించి జిల్లాలో కొరత ఏర్పడిందని ఎవ రైా ఇటుక తయారీ యూనిట్లు పెట్టేవారు ఉంటే పీఎం ఈజీపి కింద వారికి రుణాలు మంజూరు చేయాలని సూచించారు. అనంతరం నాబార్డ్ వారి పొటెన్షియల్ లింక్డ్ ప్లాన్ పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిశోర్‌పాండే, డీఆర్‌డీవో ఉమాదేవి, డీఏవో గోవిందనాయక్, గిరిజన శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, ఏఎల్‌డీం సాయి, ఇండస్ట్రీస్ జీఎం బ్యాంకర్లు తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డీఎస్ చౌహాన్

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 6 : యాసం గిలో వచ్చే వరి ధాన్యాన్ని సజా వూ కొను గోలు చేసేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ప్రభుత్వం ఇచ్చిన వరి ధాన్యం పక్కదారి పట్టించే మిల్లర్లపై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డీఎస్ చౌహాన్ ఆదేశించారు. గురువారం యాసంగి పంటల దిగుబడి అంచనా, కొను గోలు, సీఎంఆర్ ధాన్యంపై అదనపు కలెక్టర్లు , రెవెన్యూ, సివిల్ సప్లయి అధికారులు, వ్యవసాయ అధికారులతో వీసీ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో వరి సాగు భారీగా జరుగుతుందని, ధాన్యం కొను గోలుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటే సజా వూ పూర్తి చేయవచ్చన్నారు. వానకాలం సీజన్‌లో మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు కేంద్రాలకు ఇచ్చిన టార్పాలిన్లు , తేమ యంత్రాలు, తూకం యంత్రాలను సురక్షితంగా తిరిగి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు తరుచుగా మిల్లులను తనిఖీ చేయాలని, వానకాలం సీజన్‌లో ఇచ్చిన ధాన్యం నిల్వలు తక్కువ ఉంటే మిల్లర్లపై చర్యలు తీసు కోవాలని అలా జరగని పక్షంలో అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ వీసీలో పాల్గొన్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో యాసంగి సీజన్‌లో 1.40లక్షల ఎకరాల్లో వరిసాగు చేస్తున్నారని , దాదాపు 3.78 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రావడానికి అవకాశం ఉందన్నారు. వచ్చిన ధాన్యం మొత్తం కొనుగోలు చేసేందుకు పకడ్బం ధీగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తరుచుగా మిల్లులను తనిఖీ చేసి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని వివరించారు. సమావేశంలో డీఏవో గోవిం డ్‌నాయక్, డీఎం జగన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ పంపిణీ వెంటనే పూర్తి చేయాలి

గద్వాల, ఫిబ్రవరి 6 : వానకాలం 2024-2025 పంటలకు సంబంధించిన సీఎంఆర్ పంపిణీని వెంటనే పూర్తి చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ కంజూమార్ అఫ్లెర్స్ ఫుడ్, సివిల్ సప్లయ్ కమిషనర్ చౌహాన్ అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లా అదనపు కలెక్టర్లతో సీఎంఆర్ డెలివరీపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హిం చారు. గద్వాల నుంచి అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, డీఎస్‌వో స్వామికుమార్, జిల్లా మేనేజర్ విమల తదితరులు పాల్గొన్నారు. 2024-2025కు సంబం ధించి సీఎంఆర్ రైస్

వీసీలో పాల్గొన్న గద్వాల అదనపు కలెక్టర్

డెలివరీలను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి రైస్ మిల్లులో నిల్వ ఉంచిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు పరి శీంచాలన్నారు. వానాకాలం 2024-25కు సంబం ధించి ఇప్పటి వరకు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వని వారి నుంచి వెంటనే తెప్పిం చుకోవాలన్నారు. నాణ్యత గల సన్న బియ్యాన్ని సమర్థవంతంగా పంపిణీ చేయాలని సూచించారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ప్యాడీ క్లీనర్లు, గన్నీ బ్యాగులు ముందుగానే సమకూర్చుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు.

ఈతకు వెళ్లి యువకుడు మృతి

రాజోళి, ఫిబ్రవరి 6 : ఈతకు వెళ్లి యువకుడు మృతిచెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. రాజోళికి చెందిన కోల్కర్ మహ్మద్ కుమారుడు రఫీ(17) గురువారం స్నేహితులతో కలిసి సుంకేసుల డ్యాంలో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపా రు.

రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

ఎర్రవల్లి చౌరస్తా, ఫిబ్రవరి 6 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన ఎర్రవల్లి మండలం కోదండాపూర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై స్వాతి కథనం మేరకు ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లాకు చెందిన ప్రసాద్(45) మినీ డీసీఎంలో బెంగళూరు నుంచి సికింద్రాబాద్‌కు లోడ్ తీసుకొని వెళ్తున్నాడు. గరువారం నారాయణపురం స్టేజీ వద్ద 11గంటల ప్రాంతంలో రోడ్డుపై ఆగి ఉన్న ఎన్ఏహెచ్ వాటర్ కంటైనర్‌ను వెనుకనుంచి ఢీకొట్టడంతో ప్రసాద్ ఘటనా స్థలంలోనే మృతిచెందాడు. ప్రసాద్ మృతదేహాన్ని అలంపూర్ మార్చురీకి తరలించి ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

హాస్టల్ నుంచి మిస్సైన విద్యార్థి ఆచూకీ లభ్యం

గోపాల్‌పేట, ఫిబ్రవరి 6 : మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్ నుంచి మిస్సైన విద్యార్థి హైదరా బాద్ బస్టాండ్‌లో దొరికిన ఘటన చోటు చేసుకున్నది. కొత్త కోట మండలం ముమ్మలపల్లి గ్రామానికి చెందిన శ్రీవాటి సందీప్ హాస్టల్‌లో ఉంటూ స్థానిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నాడు. బుధవారం సాయంత్రం హాస్టల్ నుంచి బయటకు వెళ్లి బస్టాం డ్‌లో ఓ వ్యక్తి వద్ద ఫోన్ తీసుకొని నోట్ బుక్స్, బ్యాగ్ తీసుకోవాలి డబ్బులు కావాలని తండ్రి కురుమూర్తికి ఫోన్ చేశాడు. దీనితో అతడి తండ్రి ఫోన్ పే ద్వారా రూ.200పం పిచాడు. డబ్బులు తీసు కొని కని పిం చకుండా పోయాడు. హాస్టల్ వార్డెన్, తోటి స్నేహి తులు అంతటా వెతుకుతూ, అతడి తల్లిదండ్రులకు ఫోన్ చేశారు. వారు కూడా వెతుకసాగారు. గురువారం సందీప్ ఇతరుల ఫోన్‌తో తల్లిదండ్రులకు ఫోన్ చేశాడు. ఎక్కడ ఉన్నావని అడుగగా, హైదరాబాద్ బస్టాం డ్‌లో ఉన్నట్లు జవా బిచ్చాడు. దీనితో వెంటనే తల్లి దండ్రులు హైదరా బాద్‌లో ఉంటున్న సందీప్‌కు వరుసకు చిన్నాన్న అయిన ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేసి విషయం చెప్పగా, అతడు హుటా హుటిన బస్టాండ్‌లో ఉన్న సందీప్ వద్దకు చేరుకొని, అతడితో తల్లిదండ్రులకు ఫోన్ చేయించాడు. దీంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

రెండు కుటుంబాల మధ్య ఘర్షణ

- ఎనిమిది మంది బైండోవర్

గట్టు, ఫిబ్రవరి 6 : మండలంలోని ముచ్చోనిపల్లిలో రెండు కుటుంబాల మధ్య బుధవారం ఘర్షణ చోటు చేసుకున్నది. దీనికి సంబంధించి ఎనిమిది మందిని ఎస్సై కేటీ మల్లేశ్ తాసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై వారికి వదిలిపెట్టారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

ఎర్రవల్లి చౌరస్తా, ఫిబ్రవరి 6 : అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టుబడినట్లు ఏఎస్సై సుధాకర్ తెలిపారు. గురువారం తెల్లవారుజామున ఇటిక్యాల పోలీసులు ఎర్రవల్లి చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తుండగా కర్నూల్ నుంచి గద్వాలకు అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకొని డ్రైవర్ మహేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

ఆలయాల భద్రత కోసం తాళాలు అందజేత

పెబ్బేరు, ఫిబ్రవరి 6: ఆలయాల్లో చోరీలు జరు గకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆలయాలకు వేసే తాళాలను స్వయంగా వారే నిర్వా హకులకు అందజేస్తూ తగు సూచనలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం శ్రీరంగాపురం ఎస్సై వెంకటేశ్ స్థానిక ఆంజనేయస్వామి ఆల యానికి సెంట్రల్ లాక్‌ను అంద జేశారు.

బ్రహ్మోత్సవాల్లో బలభీముల ప్రదర్శనలు

127 కేజీల గుబ్బల గుండు ఎత్తిన రంగస్వామి

182 కేజీల ఇసుక సంచి ఎత్తిన మరియప్ప

110 కేజీల సందెరాయి ఎత్తిన రాజు

180 కేజీల దొబ్బుడు గుండు ఎత్తిన కర్ణ

అయిజ, ఫిబ్రవరి 6 : అంత రాష్ట్ర సందెరాళ్లు, గుబ్బల గుండు, దొబ్బుడు గుండు, ఇసుక సంచులు ఎత్తే పోటీల్లో బలభీములు తమ బలబ లాలను ప్రదర్శించారు. మండలంలోని ఉత్తనూర్ ధన్వంతరి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఈ పోటీలను నిర్వహించారు. పోటీలకు తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన బల భీములు హాజరుకాగా, విజేతలను దేవస్థానం ప్రకటించింది. దొబ్బుడు గుండు ఎత్తు పోటీలో రాయచూర్ జిల్లా కప్పగల్‌కు చెందిన కరుణ 180 కేజీల బరువు ఎత్తి మొదటి స్థానంలో నిలువగా, యదగిరి జిల్లా షాపూర్‌కు చెందిన మరియప్ప 180 కేజీల బరువు ఎత్తి రెండో స్థానంలో నిలిచారు. గుబ్బల గుండు ఎత్తు పోటీలో జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం జూలెకల్‌కు చెందిన రంగస్వామి 127 కేజీల బరువు ఎత్తి మొదటి స్థానంలో నిలువగా, కర్నూల్ జిల్లా సోమలగూ డూరుకు చెందిన శివ 127 కేజీల బరువు ఎత్తి రెండో స్థానం కైవసం చేసుకున్నారు.

సందెరాళ్లు ఎత్తు పోటీలో అయిజ మండలం మేడికొండ గ్రామానికి చెందిన రాజు 110 కేజీల బరువు ఎత్తి మొదటి స్థానంలో నిలువగా, గట్టు కు చెందిన ఆంజ నేయులు 100 కేజీల బరువు ఎత్తి రెండో స్థానంలో నిలిచారు. ఇసుక సంచి ఎత్తు పోటీలో యాదగిరి జిల్లా షాపూర్‌కు చెందిన మరియప్ప 182 కేజీల బరువు ఎత్తి మొదటి స్థానంలో నిలువగా, దేవదుర్గ తాలూకా మసరకల్ గ్రామానికి చెందిన ముఖేష్ 180 కేజీల బరువు ఎత్తి రెండో స్థానంతో సరి పెట్టుకున్నారు. విజేతలకు దేవస్థాన కమిటీ నగదు, మెమోంటోలను అందజేసింది.

కేంద్ర బడ్జెట్‌లో మైనార్టీ సంక్షేమానికి మొండి చెయ్యి

సమావేశంలో మాట్లాడుతున్న ఎం.డీ జబ్బార్

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 6: కేంద్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి బడ్జెట్‌లో మొండిచెయ్యి చూపించిందని ఆవాజ్ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు ఎం.డీ జబ్బార్ అన్నారు. జిల్లాకేంద్రంలోని ఆవాజ్ కార్యాలయంలో ఆవాజ్ జిల్లా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్‌లో మొండిచెయ్యి చూపించిందని రూ.50 లక్షల కోట్ల బడ్జెట్‌లో మైనార్టీలకు కేవలం రూ.3,350 కోట్లు కేటాయించడం చాలా అన్యాయమని, అందులో కూడా గతంలో కేటాయించిన వాటికంటే పెద్దవి త్తుత కోతలు విధించిందన్నారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌సిప్‌లో రూ.700కోట్లు, మైనార్టీ విద్య బడ్జెట్‌లో రూ.900కోట్ల కోత విధించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్కీములకు సంబం ధించిన బడ్జెట్‌లో రూ.900 కోట్లు, సామాజిక సేవలకు సంబంధించిన బడ్జెట్‌లో రూ.1200 కోట్ల కోత విధించిందన్నారు. ఈ నెల 10వ తేదీన హైదరాబా డ్‌లో ఇందిరాపార్కులో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగే కార్య క్రమానికి ముస్లింలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలు పునిచ్చారు. కార్య క్రమంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎం.డీ పెద్ద ఖాజా ఉన్నారు.

ముగిసిన పశుబల ప్రదర్శన పోటీలు

అయిజ, ఫిబ్రవరి 6 : రైతుల సంతోషం కోసమే రైతు సంబరాలను నిర్వహించుకోవడం నడిగడ్డలో సంప్రదాయంగా వస్తుందని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మండలంలోని ఉత్తనూర్ ధన్వంతరి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న సీనియర్ విభాగం పశుబల ప్రదర్శన పోటీలను ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. అనంతరం పశుబల ప్రదర్శన పోటీల్లో గెలుపొందిన విజేతలు, 2023-24 ఏడాది టెస్ట్ టాపర్లకు నగదు, మెమోంటోలను అందజేశారు.

ఉత్తనూర్‌లో పశుబల ప్రదర్శన పోటీల్లో సీనియర్ విభాగం వృషభరాజములు

ఆదర్శ రైతులకు సత్కారం

అయిజ, ఫిబ్రవరి 6 : మండలంలోని ఉత్తనూర్‌లోని ధన్వంతరి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 2024-25 ఏడాదిలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించిన అయిజ మున్సిపాలిటీతోపాటు మండలంలోని 28 జీపీలకు చెందిన రైతులను గురువారం ఆలయ కమిటీ సత్కరించి, మెమోంటోలను అందజేసింది.

ఉచిత కోచింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్/గద్వాల రూరల్, ఫిబ్రవరి 6: తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాలకు చెందిన బీసీ నిరుద్యోగ యువతకు ఎస్ఎస్సీ, ఆర్ఆర్బీ, బ్యాంకింగ్ సర్వీస్‌లో ఉచిత కోచింగ్‌కు దరఖాస్త